శ్రేష్ఠమైన రకమే విజయాన్ని
పొందుతుంది

★

"మైసూర్ లాంప్సు"

అన్ని పరిశ్రమలకీ, అత్యవసర
కార్యాలకీ, జనసామాన్యానికీ
ఉపయోగపడుతున్నాయి.

ప్రతీచోటా దొరకును

దీ మైసూర్ లాంప్ వర్క్సు
లిమిటెడ్

మల్లేశ్వరమ్ : : బెంగుళూరు.

★

మదరాసు ప్రెసిడెన్సీకీ, మదరాసు
స్టేట్స్‌కీ సోల్ ఏజెంట్లు :

**M/S. Dwarakanath Agencies**

**72, Venkatarangam Pillai St.**

Triplicane : : MADRAS.


# మరచిపోలేం....

నన్ను పూర్తిగా మరచిపోయినట్టువుంది. మరచిపోవడానికి కావలసినన్ని కారణాలు వున్నాయి. కాని ఆ కారణాల్లో విలువమాత్రం వుండదని తెలుసు. తెలుసుకొని యిలా ప్రవర్తించటం మన అవివేకమేమో అని నా వుద్దేశం. మన వుద్దేశాలు, ఆశయాలు, ఫలాలు ఒక్కొక్కటి జరిగిపోతే మనం అనుకున్నదానికన్నా మూడింతలు హెచ్చుసుఖాన్ని, అనుభవాన్ని పొందగలంసుమా.

ఏదియెలావున్నా ఒకర్ని ఒకరం మరచిపోలేం. బలవంతంగా మరచిపోవాలి అనుకొని కళ్ళు గట్టిగా మూసుకొని మరచిపోవడానికి ప్రయత్నించాలి. అలాఅయినా కష్టమే. ఎందుచేత అంటావా? కళ్లు మూసుకోగానే చీకటి జగత్తేకాని జిగేల్ మనే కిరణాలుమాత్రం గతాన్ని విజ్ఞప్తికితెస్తూ మెరవకపోవు. అటువంటి సుదినాలు, పరమ అవకాశాలు తుడిచే శక్తి నీలోవుంటే యింతవరకూ గ్రంథమే నడవకపోయివుండును.

ఆరోజు జ్ఞాపకంవుందీ... సీత, పక్కయింటి అమ్మాయి నీకోసంవస్తే...ఏదో సాకుచెప్పి బయటికి పంపి...కాలేజీ లేకపోవడంబట్టి యిద్దరం...తోటలోకి ఒకర్ని ఒకరం మెల్లిగా, తీపిగా మాట్లాడుకుంటూ... లేనిపోనివి అనుకుంటూ ...జామిచెట్టు దగ్గర...అటూ యిటూ చూసి...నీచెవిలో చెప్పిన రహస్యం కొంచెందూరంలో నూతిదగ్గర పోగడచెట్టు మొదట్లో జ్ఞాపకంవుందీ ... ఎడమ బుగ్గమీద నా తీపి పెదిమలు యిచ్చే అన్నశబ్దం...'రాజూ! పోగడ పువ్వులు...సంపంగి...వాడుతున్నకొలది సువాసన హెచ్చుకదూ' అని నా మెడచుట్టూ చేతులుపోనిచ్చి అల్లరిజేయలేదూ...'నలిగే చీర మడతలకన్నా చెరిగే ముంగురులు యెక్కువ అందంగా వుంటాయి కదూ' అని ఆ సమయంలోనే కదూ అన్నది.

మా అమ్మ లేకపోవడం, మీ నాన్నగారు సినిమాకి వెళ్లడం. రెండేసిమెట్లుదాటి, మేడదగ్గర, రోజా గోలెంపక్కగా, యీజీ ఛైర్‌లో చంద్రుని

* "దేశిరాజు" *

వంక మొహంపెట్టి, ఏమీ తెలియనట్టు, అంతా అమాయకంలోనే వున్నట్టు నాబటన్ను సరిదిద్దుతూ.

'మరి ఈ Army అంతా demobilise చేస్తారటగా...పాపం వాళ్లగతేంకాను...' అని యెంతో అభిమానంగా అనటం...ఆ జవాబుకు నవ్వటం ... 'ఆ'...పశ్చిమదేశాల్లో మూడుకోట్లమంది ఆడవాళ్లకు భర్తలులేకుండా వున్నారు...వాళ్లకి జతలు చేకూర్చేందుకు మనవాళ్లని పంపి Problem ను solve చేస్తారు.' ఛీఛ్...'అందులో రాజూ నువ్వు కూడానా...' అని నువ్వు అడిగే ప్రశ్నలు...'ఆ! ...నీలాటి అమ్మాయి దగ్గరకి...' ఇంతట్లో వీధిలో చప్పుడు...'కు' రావడం, గుర్రుగం...పేకాట ఆడడం...ఏమయినట్టు.

మన జీవితాల్ని మనం అర్థం చేసుకోం—అందరూ, అందుకోసమే మనల్ని దేవుడు సృష్టించేడని వేదాంతం వెలిబుస్తారు...మనకీ, పశువులకి తేడా యేమిటి! మనకి విజ్ఞానం, స్పృహ పరిస్థితులు అర్థం చేసుకోవడం తెలుసు. కాని పశువులు ఆ ఋతువులోనే అర్థంచేసుకొని మెసులుతాయి. మనకి అటువంటిదేం లేదుగా.

మొన్న ఒకాయనతో నోరుజారి అన్నా 'చలికాలం వచ్చిందండీ...' అని.

ఆయన పకాలుననవ్వి...'మరేం...ఇటువంటి కరువుదినాల్లో కంబళ్ళు చాలా ఖరీదండీ...అలాగే గడపవచ్చు.' అనిఅన్నాడు. అతను అన్న మాటలు అర్థంఅయినా అవనట్టు నటించా, 'నీచబుద్ధే తప్ప మరొకటి యేంవుంది—నీకూ అటువంటిదేనా.'

ఛా! చూడూ తెల్లవారగానే లేస్తే చలిగాలి కొడ్తూవుంటుంది. ప్రకృతిలోవుంటే ప్రతి జీవరాసులూ, చెట్లూ, కొండలూ, గుట్టలూ, ప్రతిదీ యెంతో నిశ్చలంగానూ, హాయిగానూ మనకు అగుపడడం... చలికి కొంచెంగా వణకడం, దగ్గిరగావుంటే నీళ్ళ పొయ్యిదగ్గర చలికాచుకోవడం...తీయని భావాలు జ్ఞప్తికిరావడం...మనకి యెంతసరదాగా, హాయిగా వుంటుందో చెప్పు సుధా.


యువ ప్రచురణలు అంతటా దొరుకుతై దొరకనిచో మాకువ్రాయండి. 6-0-0 విలువగల పుస్తకాలు తెప్పిస్తే పోస్టు ఖర్చులు మేము భరించి పంపుతాము.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | సుందర్ | సారీస్ | ,, | 3- 0-0 |
| 2. | స్త్రీ | ,, | 'చలం' | 2- 0-0 |
| 3. | మైదానం | ,, | ,, | 1- 0-0 |
| 4. | బిడ్డల శిక్షణ | ,, | ,, | 1- 4-0 |
| 5. | కన్నీటికాలువ | ,, | ,, | 0-12-0 |
| 6. | చిత్రాంగి | ,, | ,, | 0-12-0 |
| 7. | రాజు-మంత్రి | ,, | మూర్తి | 0-12-0 |
| 8 | వరప్రసాదం | ,, | కుటుంబరావు | 0-12-0 |
| 9. | కవిరాట్టు | ,, | ,, | 0-12-0 |
| 10. | నీకేం కావాలి | ,, | ,, | 0-12-0 |
| 11. | పాపం!!! | (కథలు) | 'చలం' | 0-12-0 |
| 12. | హంపీ కన్యలు (నవల) | | ,, | 0-12-0 |
| 13. | అరుణ | ,, | ,, | 0-12-0 |
| 14. | బ్రాహ్మణీకం | ,, | ,, | 0-12-0 |
| 15. | ఆనావీలర్ | ,, | సారీస్ | 0-12-0 |
| 16. | మారుపేర్లు | ,, | కుటుంబరావు | 0-12-0 |
| 17. | కులంలేని మనిషి | ,, | ,, | 0-12-0 |
| 18. | బడదీదీ | ,, | శరత్ బాబు | 0-12-0 |
| 19. | పతివ్రత | ,, | ,, | 0-12-0 |
| 20. | పల్లీయులు | ,, | ,, | 1- 8-0 |
| 21. | దేవదాసు | ,, | ,, | 1- 8-0 |
| 22. | పరిణీత | ,, | ,, | 0-12-0 |
| 23. | హేమాంగిని | ,, | ,, | 0-12-0 |
| 24. | నారీర్ మూల్య | ,, | ,, | 0-12-0 |
| 25. | తోకచుక్క | (కథలు) | 'చక్రపాణి' | 0-12-0 |
| 26. | పాతమంగలి | ,, | ,, | 0-12-0 |
| 27. | వనఫూల్ రచనలు | | ,, | 0-12-0 |
| 28. | బెంగాలీ కథలు | ,, | ,, | 0-12-0 |
| 29. | ప్రగల్భప్రేతము | ,, | ,, | 0-12-0 |
| 30. | పాంచజన్యం | ,, | ,, | 0-12-0 |
| 31. | కదంబం | ,, | నార్ల | 0-12-0 |
| 32. | రూం టు లెట్ | ,, | బాలకృష్ణశాస్త్రి | 0-12-0 |
| 33. | మంగమ్మ | (నాటకం) | 'చలం' | 1- 0-0 |
| 34. | పలితకేశము | (కావ్యం) | దువ్వూరి | 1- 0-0 |

యువ బుక్ డిపో.,

జి. టి. :: గవర్నరుపేట

మద్రాసు. :: బెజవాడ